క్లుప్తంగా

నేడు ఎర్రదొడ్డిలో వైఎస్సార్‌సీపీ ప్రచారం

కోడుమూరు రూరల్‌: మండలంలోని ఎర్రదొడ్డి, చిల్లబండ గ్రామాల్లో గురువారం ఉదయం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్‌, కుడా మాజీ చైర్మన్‌ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేయనున్నారని జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

నివాళి



నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సి.బెళగల్‌: మండల కేంద్రానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త చాకలి మాధవస్వామి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నేతలు బుధవారం సి.బెళగల్‌లోని ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి తమ్ముడు, వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి చాకలి రామకృష్ణను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరిలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సంధ్యావిక్రమ్‌ కుమార్‌, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎస్‌ఎం బాషా, జేసీఎస్‌ మండల కన్వీనర్‌ సీబీ తులసిరెడ్డి, సర్పంచ్‌ పాండురంగన్న, మండల కార్యదర్శులు బాయికాటి మద్దిలేటి, ముందరింటి వెంకటేష్‌, గోపాల్‌, కో ఆప్షన్‌ సభ్యుడు ముల్లా హారున్‌, లచ్చప్ప ఉన్నారు.

జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి



గూడూరులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గూడూరు: వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని మున్సిపల్‌ చైర్మన్‌ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్‌ చైర్మన్‌ పీఎస్‌ అస్లామ్‌ అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని 8,9 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. వైఎస్‌ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటే సంక్షేమ పథకాలు ఇలానే కొనసాగుతాయని తెలిపారు. అన్ని వర్గాలకు మేలు జరగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బీవై రామయ్య, ఆదిమూలపు సతీష్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు జె.ఆబేల్‌, ఎల్‌.వెంకటేశ్వర్లు, బి.సుభాకర్‌, పత్తి రంగడు, సత్యాలు, ప్రవీణ్‌, ప్రతాప్‌, వీరేష్‌, వళి, క్రాంతిగౌడ్‌, టైలర్‌ మధు, నజీర్‌ అహ్మద్‌, పీఎస్‌ షఫీ, ముకుంద, కౌన్సిలర్లు దస్తగిరి, విజయ్‌, ఎరుకలి బజారి, టీచర్‌ కిషోర్‌, నంద కిషోర్‌, కలామ్‌, పి.రామాంజనేయులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



హుసేనాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాధవీలతారెడ్డి

ఓర్వకల్లు: వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పోచా బ్రహ్మానందరెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డిని గెలిపించాలని కాటసాని మాధవీలతారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని హుసేనాపురం గ్రామంలో పర్యటించారు. గతంలో చంద్రబాబు పొదుపు మహిళల రుణాలు మాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారని తెలిపారు. మరోసారి ఆయన్ను నమ్మి మోసపోవద్దని సూచించారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సింగిల్‌ విండో చైర్మన్‌ నాగతిరుపాలు, నాయకులు జీకే వెంగన్న, రామేశ్వరరెడ్డి, గుర్రాల చెన్నారెడ్డి, మాజీ సర్పంచ్‌ చిన్న అయ్యన్న, గోపా రమణారెడ్డి, మోహన్‌రెడ్డి, బొగ్గుల రంగడు, మద్దిలేటి పాల్గొన్నారు.

మామిడి రైతు కుదేలు



ఈదురు గాలులకు రాలిన మామిడికాయలు

పాణ్యం: ఈదురు గాలుల ధాటికి మామిడి కాయలు నేలరాలాయి. పాణ్యం, కొణిదేడు తదితర గ్రామాల్లో మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. పలు గ్రామాల్లో విద్యుత్‌ స్తంభాలు, భారీ వృక్షాలు నేలకొరిగాయి. మామిడి కాయలు రాలిపోయాయి. బుధవారం ఉదయం పొలాలకు వెళ్లి రైతులు రాలిపోయిన కాయలను చూసి.. పంట చేతికొచ్చే సమయంలో ఇలా జరిగిందని కన్నీరుమున్నీరయ్యారు. పాణ్యంలో మంగళవారం రాత్రి 8 గంటల నుంచి బుధవారం మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్‌ సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు.

ల్యాండ్‌ టైటిలింగ్‌ చట్టంపై దుష్ప్రచారం సరికాదు

ల్యాండ్‌ టైటిలింగ్‌ చట్టంపై అవగాహనారాహిత్యంతో టీడీపీ దుష్ప్రచారం చేయడం మానుకోవాలని ఎమ్మెల్యే కాటసాని హితవుపలికారు. ఈ చట్టం ద్వారా పేదలకు శాశ్వత భూ హక్కులు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ఒకప్పుడు ఈ చట్టం అమలు చేస్తే పేదలకు ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పిన టీడీపీ పెద్దలు, ఇప్పుడు తప్పుడు ప్రచారం చేయడం నీచరాజకీయాలకు నిదర్శనమన్నారు. అసలు ఈ చట్టాన్ని ఇంకా అమలు చేయలేదని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఎన్నికల సమయంలో జగన్‌మోహన్‌రెడ్డిపై అబండాలు మోపుతున్నారని మండిపడ్డారు.

వైఎస్సార్‌సీపీతోనే భవిష్యత్తు

వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారని తెలిపారు. కరోనా సమయంలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పథకాలను ఆపలేదని చెప్పారు. అర్హతే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. సచివాలయ, వలంటీర్‌ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని కోరారు. మరోసారి అధికారంలోకి రాగానే కల్లూరు, ఓర్వకల్లు మండల ప్రజానీకానికి గోరుకల్లు, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాం ద్వారా సాగునీటి సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ అభ్యర్థిగా పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఫ్యాన్‌ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

టీడీపీది 'మోసఫెస్టో'

- ఆ పార్టీ నేతల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు
- ల్యాండ్‌ టైటిలింగ్‌ చట్టంపై దుష్ప్ర చారం మానుకోవాలి
- జగన్‌తోనే బంగారు భవిష్యత్తు
- వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే
- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



కాటసాని ప్రచారానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన పార్టీ నాయకులు, అభిమానులు

ఓర్వకల్లు: వైఎస్సార్‌సీపీది మేనిఫెస్టో అయితే టీడీపీది మోసఫెస్టో అని.. ఆ పార్టీ హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఓర్వకల్లు మండలం లొద్దిపల్లె, మీదివేముల గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాలలో ఆయనకు అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా కాటసాని మాట్లాడుతూ.. అధికారం కోసం పాకులాడుతున్న చంద్రబాబు ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఆచరణ సాధ్యం కాని హామీలతో మరోసారి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. అసలు వారి మేనిఫెస్టో చూస్తుంటే సామాన్య ప్రజలకు నమ్మశక్యం కావడం లేదని పేర్కొన్నారు. ఆ పార్టీకి ఓటమి భయం పట్టుకుందని.. అందుకే ప్రజల్లో లేనిపోని అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. చెప్పుకోవడానికి ఏమీ లేకనే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. 2014 ఎన్నికల సమయంలో 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించిన విషయం ప్రజలు ఇంకా మరిచిపోలేదని తెలిపారు. ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో సంక్షేమ పథకాలు, సచివాలయ, వలంటీర్‌ వ్యవస్థ ద్వారా కోట్లు ఖర్చు చేయగా, ఇలాగైతే రాష్ట్రం మరో శ్రీలంకగా మారుతుందని ప్రచారం చేస్తున్న చంద్రబాబు, ఆయన మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్‌ సిక్స్‌ పథకాలకు నిధులను ఎక్కడ నుంచి తెస్తారు? జేబు నుంచి ఇస్తారా? లేదంటే దొంగనోట్ల వ్యాపారం చేస్తారా? అని ఎద్దేవా చేశారు. కేవలం ప్రజలకు కల్లబొల్లి మాటలతో ప్రలోభాలకు గురిచేసి అధికారంలోకి రావాలని చూస్తున్నారే తప్పా.. ప్రజలకు మేలు చేయాలని లేదని విమర్శించారు.



ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



ఎన్నికల ప్రచారంలో కాటసాని

టీడీపీ నేతలే కబ్జాదారులు

టీడీపీ నాయకులే అసలైన భూ కబ్జాదారులని కాటసాని విమర్శించారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేక అస్తమానం కబ్జాదారుడని అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వారి అక్రమాలు, భాగోతం తమకు తెలుసని.. తాను సభ్యత లేకుండా మాట్లాడనని, ఇదంతా వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని పేర్కొన్నారు. ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌ యార్డు చైర్మన్‌ శ్రీరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ తిప్పన్న, జెడ్పీటీసీ సభ్యుడు రంగనాథ్‌గౌడు, మాజీ ఎంపీపీ చెన్నూరు సంజీవరెడ్డి, జేసీఎస్‌ మండల కన్వీనర్‌ లోటర్‌బాషా, సింగిల్‌ విండో చైర్మన్లు నాగతిరుపాలు, చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు పుష్పమ్మ, రజితమ్మ, ఎంపీటీసీ సభ్యులు నాగశిరీష, పద్మనాభరెడ్డి, లొద్దిపల్లె ప్రభాకర్‌రెడ్డి, నాగేంద్రారెడ్డి, రాజేశ్వరరెడ్డి, వీరభద్రారెడ్డి, వెంకటస్వామి, వెంకటరాముడు, హనుమన్న, వెంకటేశ్వర్లు, కిరణ్‌, జగన్‌మోహన్‌రెడ్డి, కె.సంజీవరెడ్డి, రమేష్‌నాయుడు, కిష్టయ్య పాల్గొన్నారు.

మళ్లీ వైఎస్సార్‌సీపీదే గెలుపు

- ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశాం
- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: మరోసారి ఫ్యాన్‌ ప్రభంజనం ఖాయమని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం తనయుడు కాటసాని శివనరసింహారెడ్డి, కార్పొరేటర్లు సుదర్శన్‌రెడ్డి, మిద్దె చిట్టెమ్మతో కలిసి కల్లూరు అర్బన్‌ 29, 30, 31వ వార్డుల్లో ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99శాతం అమలు చేశామన్నారు. చెప్పిన వాటితో పాటు చెప్పనవి కూడా ప్రజల అభ్యున్నతి కోసం అమలు చేశామన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న ప్రతి పథకం కొనసాగాలంటే మరోసారి వైఎస్‌ జగన్‌ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. కల్లూరు అర్బన్‌ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేశామన్నారు. తాగునీటి కోసం తొమ్మిది ఓహెచ్‌ఆర్‌ఎస్‌ ట్యాంక్‌లను నిర్మించనున్నట్లు తెలిపారు.

చంద్రబాబును నమ్మి మోసపోవద్దు

ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పే చంద్రబాబును నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే కాటసాని ప్రజలకు సూచించారు. 2014 ఎన్నికల్లో బాబు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం చేపట్టాక వాటిని నెరవేర్చకుండా ప్రజలను నిండా ముంచారన్నారు. మాట మీద నిలబడని చంద్రబాబుకు మరోసారి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, జయన్న, ఫిలిప్స్‌, శివారెడ్డి, హేమలత, అన్నపూర్ణమ్మ, తిరుపాల్‌, పెద్దన్న, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

కల్లూరు: రోజురోజుకు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసలు పెరుగుతున్నాయి. బుధవారం కల్లూరు అర్బన్‌ పరిధిలోని 29, 30వ వార్డులకు చెందిన టీడీపీ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, రఘు, గోపీనాథ్‌రెడ్డిలతో పాటు సుమారు 130 కుటుంబాలు శివారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాటసాని, శివనరసింహారెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

అండగా నిలవండి.. సేవకుడిగా పనిచేస్తా

- వైఎస్సార్‌సీపీ కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్‌
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌ రెడ్డి



ఓటు అభ్యర్థిస్తున్న ఆదిమూలపు సతీష్‌, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

కర్నూలు సిటీ: కోడుమూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని.. ఎన్నికల్లో అండగా నిలబడాలని ఎమ్మెల్యే అభ్యర్థి డా.ఆదిమూలపు సతీష్‌, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డి కోరారు. బుధవారం కర్నూలు అర్బన్‌ మండల పరిధిలోని వార్డుల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా తమ బతుకుల్లో వెలుగులు తీసుకొచ్చిన వైఎస్‌ జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుంటామని ఈ సందర్భంగా పలు కుటుంబాలు వారితో పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సతీష్‌, కొత్తకోట ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి పార్టీలకు అతీతంగా పథకాలు అందించామన్నారు. ఇలాంటి పారదర్శక పాలన మరో ఐదేళ్లు కొనసాగాలంటే మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా బీవై రామయ్యకు ఓటు వేసి గెలిపించాలని సతీస్‌ కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సాంబ శివరావు, జగన్‌ యాదవ్‌, కిరణ్‌, దత్తు యాదవ్‌, యాగంటి, ఈర్షద్‌, నారాయణ, సూరి, మెయిన్‌, ఇస్మాయిల్‌, అనీఫ్‌, రమణ, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలు జగనన్నకు మద్దతుగా నిలవాలి



ముస్లిం మత పెద్దలతో మాట్లాడుతున్న కుడా మాజీ చైర్మన్‌ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్‌

కర్నూలు (హాస్పిటల్‌): మంచి చేసిన ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డికి మైనార్టీలందరూ ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని కోడుమూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్‌ ఆదిమూలపు సతీష్‌, కుడా మాజీ చైర్మన్‌ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి కోరారు. బుధవారం రాత్రి 38, 39, 40 వార్డు మామిదాలపాడు, మునగాలపాడు, మాసా మసీదులకు చెందిన మైనార్టీల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో 40వ వార్డు కార్పొరేటర్‌ విక్రమసింహారెడ్డి, 39వ వార్డు కార్పొరేటర్‌ సాంబశివరావు, ఏపీ ఐడీసీ డైరెక్టర్‌ హనుమంతరెడ్డి పాటిల్‌, ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకులు అలీ అహ్మద్‌, ముజమ్మిల్‌, ఎస్‌ఆర్‌టీ కళ్యాణ్‌ రెడ్డి, అస్లాం తదితరులు పాల్గొన్నారు .

వైఎస్సార్‌సీపీలోకి గోనవరం వాసులు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సూర్యనారాయణరెడ్డి

పాణ్యం: మండలంలోని గోనవరం గ్రామానికి చెందిన పలువురు బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సద్దల సూర్యనారాయణరెడ్డి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పాణ్యం నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే కాటసాని అభివృద్ధి చేసి చూపారన్నారు. పార్టీలో చేరినా వారిలో టి.రోషి, నాగరాజు, అనిల్‌, అభిషేకం, సుబ్బరాయుడు, మురళి, రాజు తదితరులు ఉన్నారు. నాయకులు భాస్కర్‌, సురేష్‌రెడ్డి, ప్రకాశం, శేఖర్‌, పెదరామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను గెలిపించుకుంటేనే భవిష్యత్‌



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి

కోడుమూరు రూరల్‌: జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటేనే ప్రజలకు మంచి భవిష్యత్‌ ఉంటుందని.. వైఎస్సార్‌సీపీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలని కోడుమూరు జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం కోడుమూరులో స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, భవిష్యత్‌లో మరిన్ని సంక్షేమ పథకాలు పొందాలన్నా మరోసారి జగనన్నను గెలిపించుకోవాలన్నారు. సమయం తక్కువగా ఉన్నందున నాయకులంతా ప్రభుత్వం చేసిన మేలును ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

నేటి బహిరంగ సభను జయప్రదం చేయండి

గురువారం సాయంత్రం కోడుమూరులో కుడా మాజీ చైర్మన్‌ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి బీవై.రామయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్‌ ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభ, ర్యాలీని జయప్రదం చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి కోరారు. పార్టీ నాయకులు విజయ్‌కుమార్‌, ప్రవీణ్‌ కుమార్‌, రమేష్‌నాయుడు, మాదులు, మల్లారెడ్డి, తేనేశ్వరరెడ్డి, మగ్బుల్‌బాషా, రాఘవేంద్ర, లింగమయ్య, సోమన్న, రవిబాబు, విష్ణుదాసు, వీర, బైన్‌దొడ్డి హనుమంతు, వెంకటేష్‌, షేక్షావలి, కర్ణ, లింగమూర్తి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనంతా కరువుమయం



ఎన్నికల ప్రచారంలో కాటసాని శివనరసింహారెడ్డి

గడివేముల: చంద్రబాబు పరిపాలన అంతా కరువుమయమని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌ రెడ్డి తనయుడు శివ నరసింహారెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం గడివేముల మండలం దుర్వేసి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేశారు. ఫ్యాన్‌ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో చేసే మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. సంక్షేమం అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ సీఎం జగన్‌ మోహన్‌ రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎమ్మెల్యేగా కాటసాని రాంభూపాల్‌ రెడ్డి గెలిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తారని పేర్కొన్నారు. ఎన్ని పార్టీలు జతకట్టినా మళ్లీ సీఎం జగన్‌మోహన్‌ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు ఆర్బీ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌ మమత, వైఎస్సార్‌సీపీ నాయకులు కృష్ణారెడ్డి, శంకర్‌ రెడ్డి, రమేష్‌, దస్తగిరిరెడ్డి, ఆనంద్‌ రెడ్డి, అనిల్‌ కుమార్‌ రెడ్డి, మేఘనాథ్‌ రెడ్డి, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

కాటసానిని గెలిపించుకుందాం



పోలకల్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ మునెప్ప

పాణ్యం: నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కాటసానిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ఎంపీపీ ఉసేన్‌బీ, పార్టీ నాయకులు కోరారు. పాణ్యం మూడో వార్డులో ప్రచారం చేశారు. అలాగే కొండజుటూరు గ్రామంలో జెడ్పీటీసీ సభ్యురాలు సద్దల సరళమ్మ, సూర్యారాయణరెడ్డి, సర్పంచ్‌ సద్దల సుజిత్‌రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు.

సి.బెళగల్‌: మండలంలోని పోలకల్‌ గ్రామంలో ఎంపీపీ బొతల మునెన్న పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. నాయకులు నరసింహుడు, పులిరాజు, ప్రభాకర్‌రెడ్డి, బాలరాజు, చిన్నకొండయ్య, రాజు, సోమప్ప పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపునకు కలసికట్టుగా పనిచేద్దాం



కోట్ల హర్షవర్ధన్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న వెంకటగిరి యువకులు

కోడుమూరు రూరల్‌: వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపునకు కలసికట్టుగా పని చేయాలని కుడా మాజీ చైర్మన్‌ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి సూచించారు. మండలంలోని వెంకటగిరి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్‌ గోపాల్‌రెడ్డి, తిమ్మారెడ్డి, గంగుల విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో 50 మందికి పైగా యువకులు బుధవారం కోడుమూరులో కోట్ల హర్షవర్ధన్‌రెడ్డిని కలిసి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కోట్ల హర్ష మాట్లాడుతూ.. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటేనే రాష్ట్రానికి, ప్రజలకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. చంద్రబాబు బూటకపు హామీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని, ప్రజలెవ్వరూ బాబును నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో అమలు చేసిన పథకాలు, మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకట శివుడు, శివ, శ్రీనివాసులు, వెంకటేష్‌, మద్దిలేటి పాల్గొన్నారు.

గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం



కె.నాగలాపురంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మధుసూదన్‌



గుడిపాడులో వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రచారం

గూడూరు రూరల్‌: మండల వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బీవై రామయ్య, ఆదిమూలపు సతీష్‌కు మద్దతుగా ఆ పార్టీ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు. బుధవారం గుడిపాడులో ముత్యాలస్వామిదేవి, కృష్ణారెడ్డి, రంగారెడ్డి, సురేష్‌ ఆధ్వర్యంలో.. కె.నాగలాపురంలో మధుసూదన్‌, నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. చనుగొండ్లలో ఎంపీపీ సునీత, విజయప్రతాప్‌రెడ్డి, జూలకల్‌లో దివాకర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, మునగాలలో సర్పంచ్‌ గోపాల్‌, రామాంజనేయులు ప్రచారంలో పాల్గొన్నారు.

పోలింగ్‌ కేంద్రాల పరిశీలన

గూడూరు రూరల్‌: మండల పరిధిలోని పెంచికలపాడు, గుడిపాడు, జూలకల్‌, ఆర్‌.ఖానాపురం, మునగాలలో ఏర్పాటు చేసిన పోలింగ్‌ కేంద్రాలను బుధవారం ఎంపీడీఓ జయశ్రీ పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో టాయిలెట్లు, తాగునీరు, సీసీటీవీ, పరిసరాలు, ర్యాంపులు, తదతదిర సౌకర్యాలను పరిశీలించారు.